# రిపబ్లిక్ పరేడ్‌కు ఎంపిక



భార్గవ్‌యాదవ్, రంగనాథ్

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** దిల్లీలో జనవరి 26న జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి, ఎన్‌సీసీ క్యాడెట్ భార్గవ్‌యాదవ్ ఎంపికయ్యాడు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 57 మంది క్యాడెట్ల జాబితాలో ఉన్నారు. అందులో జిల్లా నుంచి క్యాడెట్ భార్గవ్‌యాదవ్‌కు అవకాశం దక్కడం విశేషం. డ్రిల్, కల్చరల్, ఫ్లాగ్‌ఏరియా, ఫైరింగ్ తదితర విభాగాల్లో జరిగే ఎన్‌సీసీ పోటీల్లో కూడా ఆ విద్యార్థి పాల్గొంటున్నాడు. ఆంధ్ర, తెలంగాణ కాంటిన్‌జెంట్‌ను నడిపించడానికి ఆర్ట్స్ కళాశాల అసోసియేట్ లెఫ్టినెంట్ ఆఫీసరు రంగనాథ్ ఎంపికయ్యారు. ఆయన ఆర్ట్స్ కళాశాల వాణిజ్యశాస్త్రం విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. వీరివురిని ఇన్‌ఛార్జి ఆర్జేడీ, ప్రిన్సిపల్ నాగలింగారెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

# అనంత ప్రతిభకు దిల్లీలో గుర్తింపు

**అనంతపురం విద్య, న్యూస్ టుడే:** అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ ప్రతిభ దిల్లీకి చేరిందని ఆ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణరావు పేర్కొన్నారు. దిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకల్లో ఆర్ట్స్‌కళాశాలకు చెందిన ఎన్‌సీసీ లెఫ్టినెంట్ రంగనాథ్, క్యాడెట్ భార్గవయాదవ్ అనంతకు చేరుకున్నారు. దీంతో ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు వారికి ఘనస్వాగతం పలికారు. టవర్‌క్లాక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డ్రామాహాల్లో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కెప్టెన్ చంద్రశేఖర్‌రెడ్డి, వాణిజ్యశాస్త్రం విభాగాధిపతి రవీంద్రరెడ్డి, అధ్యాపకులు మల్లికార్జున, ప్రభాకర్‌రెడ్డి, వెంకటస్వామి, శ్రీధర్, శ్రీరాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.



**ఎన్‌సీసీ లెఫ్టినెంట్ రంగనాథ్, క్యాడెట్ భార్గవయాదవ్‌ను సన్మానిస్తున్న ఆర్ట్స్‌కళాశాల అధ్యాపకులు**



కిరణ్‌కుమార్‌రెడ్డి, అరుణ్ వెంకటసాయినాథ్, జగత్‌గురు, గౌతమ్‌రాజు, రాజు

# అనంత కుర్రాళ్లు సాధించారు!

**అనంతపురం విద్య:** అనంత కుర్రాళ్లు జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఎన్‌సీసీ జాతీయ శిబిరానికి ఎంపికయ్యారు. ఈసారి ఎంపిక ప్రక్రియ ఆన్‌లైన్‌లోనే జరిగింది. అనంతపురం ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, అరుణ్ వెంకటసాయినాథ్, జగత్‌గురు ప్రసాద్, గౌతమ్‌రాజు, రాజు ఎంపికయ్యారు. ఈనెల 13 నుంచి 20 వరకు నిర్వహించే 'ఏక్‌భారత్-శ్రేష్ఠభారత్' శిబిరంలో పాల్గొంటారు. కర్రసాము, వక్తృత్వం, కరోనా ప్రభావం తదితర అంశాలను వివరిస్తారు.

# ఘనంగా రక్తదాతల దినోత్సవం

**అనంతపురం సప్తగిరి సర్కిల్:** స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రక్తదాతల దినోత్సవాన్ని మంగళవారం వైద్యారోగ్య శాఖ, ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 18 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. జిల్లాలో లైసెన్స్ పొందిన బ్లడ్ బ్యాంకుల ద్వారా నిర్వహించే శిబిరాల్లో రక్తదానం చేయాలని ఆమె కోరారు. కేంద్రప్రభుత్వం ఈ రక్త కోష్ అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు.

□ ఆన్‌సెట్ సౌజన్యంతో నగరంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో జేఎన్‌టీయూ, కేంద్రియ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆన్‌సెట్ సీఈఓ కేశవనాయుడు హాజరై మాట్లాడుతూ కార్ల్ లాండ్ స్టీనర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఏటా జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీ అని తెలిపారు. జేఎన్‌టీయూ అనంతపురం, కేంద్రియ విశ్వ విద్యాలయాలకు చెందిన 86 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ ఓఎస్‌డీ డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం Wed, 15 June 2022
https://epaper.sakshi.com/c/68631378

# విద్యార్థులకు పారితోషికం

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పారితోషికం అందజేశారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల్లో కళాశాలకు చెందిన 409 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున రూ.4,19,000 డీఎస్పీ వీరరాఘవరెడ్డి చేతుల మీదుగా ఎస్పీ ఆదేశాల మేరకు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు నాగలింగారెడ్డి, సీఐ రెడ్డెప్ప, ఎన్‌సీసీ అధికారి రంగనాథం, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారులు సలీం, శ్రీధర్, సుధాకర్ పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న డీఎస్పీ వీరరాఘవరెడ్డి




క్యాడెట్లను అభినందిస్తున్న ప్రధానాచార్యులు నాగలింగారెడ్డి

# కీర్తిని చాటిన విద్యార్థులకు అభినందనలు

**అనంతపురం విద్య:** అనంత కీర్తిని ఢిల్లీలో మారు మోగేలా చేయడం అభినందనీయమని ప్రధానాచార్యులు నాగలింగారెడ్డి కొనియాడారు. గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొని వచ్చిన ఎన్‌సీసీ క్యాడెట్లు భరత్‌నాయక్, సతీష్‌కుమార్‌రెడ్డి అనంతకు వచ్చారు. శుక్రవారం వారికి ఘనస్వాగతం పలికారు. దేశసరిహద్దుల్లో దేశం కోసం పాటుపడాలన్నారు. కళాశాల విద్యార్థులను మూడేళ్లుగా గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొనేలా తీర్చి దిద్దడంతో పాటు ఈ సంవత్సరం ప్రధానమంత్రి బ్యానర్‌ను కైవసం చేసుకొనేలా తర్ఫీదు ఇవ్వడంపై ఎన్‌సీసీ లెఫ్టినెంట్ రంగనాథ్‌ను అభినందించారు.

# ఆర్ట్స్ కళాశాల విద్యార్థికి జాతీయ స్థాయి గుర్తింపు



ట్రోఫీ అందుకున్న ఆనందంలో సతీష్ కుమార్ రెడ్డి

అనంతపురం విద్య: అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ రెండో సంవత్సరం చదువుతున్న సతీష్‌కుమార్ రెడ్డికి జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కింది. ఎన్‌సీసీ (నేషనల్ కేడెట్ కార్ప్స్) ఉత్తమ కంటింజెంట్ కమాండర్‌గా ఎంపికైన పి.సతీష్ కుమార్ రెడ్డి.. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నాడు. రిపబ్లిక్ డే సందర్భంగా న్యూఢిల్లీలో నార్మల్ డ్రిల్, రైఫిల డ్రిల్ పోటీలకు దేశ్యాప్తంగా 79 టీమ్‌లు రాగా, ఏపీ, తెలంగాణ టీం గెలిచింది. ఇందులో సతీష్ కుమార్ రెడ్డి (కంటింజెంట్ కమాండర్ –లీడర్)గా వ్యవహరించాడు.

సాక్షి అనంతపురం Fri, 29 January 2021
https://epaper.sakshi.com/c/58045852

# గణతంత్ర వేదిక.. అనంత కీర్తిపతాక

## రైతు బిడ్డ.. కంటింజెంట్ కమాండర్



సతీష్‌రెడ్డి

అనంత గ్రామీణం సోమలదొడ్డికి చెందిన సతీష్‌రెడ్డికి రిపబ్లిక్ పరేడ్‌లో రెండు తెలుగు రాష్ట్రాలకు కంటింజెంట్ కమాండర్ హోదా దక్కింది. తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, రాజారెడ్డి వ్యవసాయం చేస్తారు. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతూ.. ఎన్‌సీసీ క్యాడెట్‌గా ఎంపిక అయ్యాడు. తర్ఫీదుతో అవకాశం దక్కించుకున్నాడు. ప్రధానమంత్రి ర్యాలీలో పాల్గొనడంతో పాటు పరేడ్ చేసే అవకాశం దక్కింది. ఎన్‌సీసీలో బి-సర్టిఫికెట్ సాధనకు శిక్షణ పొందుతున్నాడు. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వద్ద డ్రిల్ చేసి మెప్పించాడు. సికింద్రాబాద్‌లో జరిగిన ఇంటర్‌గ్రూప్ పోటీల్లో, కర్నూలులో జరిగిన ఇంటర్ యూనిట్ పోటీల్లో పాల్గొన్నాడు. ఆర్మ్‌డ్‌ఫోర్స్ ఫ్లాగ్‌డేకు నిధులు సేకరించాడు. కరోనా సమయంలో ఎన్‌సీసీ క్యాడెట్ల సేవలు అవసరం కావడంతో అందులో భాగస్వామ్యం అయ్యాడు. శారీరక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు చూసి కమాండర్‌గా అవకాశం దక్కింది.

## దిల్లీలో జిల్లా పౌరుల ప్రదర్శన

**న్యూస్‌టుడే- అనంతపురం విద్య**

విజయనగర కాలం నాటి శిల్ప కళాసౌందర్యాన్ని ఆంధ్రప్రదేశ్ ఘనతగా చాటేందుకు లేపాక్షి వైభవాన్ని శకటంగా రూపొందించి దిల్లీ రాజ్‌పథ్ వేదికగా జరిగే పరేడ్‌లో ప్రదర్శించనున్నారు. రాష్ట్రంలోని ఏ జిల్లాకు దక్కని అవకాశం అనంతకు దక్కింది. జిల్లాకు చెందిన ముగ్గురు కుర్రకారు గణతంత్ర వేడుకల్లో తమ ఘనతను చాటనున్నారు. మంగళవారం దిల్లీలోని రాజ్‌పథ్‌లో జరిగే గణతంత్ర పరేడ్, సైనిక విన్యాసాల్లో పాలుపంచుకొనే అవకాశం దక్కింది. జిల్లాలోని చిన్నారుల్లో ప్రాథమిక స్థాయిలోనే రాజ్యాంగం, వాటి ఫలాలు ఏమిటో గట్టి పునాది వేసేందుకు 8వారాల పాటు కార్యక్రమాలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా చైతన్యం కల్పించారు. అనంత ఖ్యాతిని దేశరాజధానికి మోసుకెళ్లిన కుర్రకారు ప్రత్యేకత ఏమిటి, అనంతకే ఆ ఘనత ఎందుకు దక్కిందో తెలుసుకుందాం.

## తండా నుంచి దిల్లీకి



భరత్‌నాయక్

పామిడి మండలం పాళెం తండాకు చెందిన భరత్‌నాయక్‌కు దేశభక్తి కోసం దిల్లీ తలుపు తట్టింది. ఇంటి వద్ద అమ్మా, నాన్న నరసింహులు నాయక్, గంగమ్మ వ్యవసాయంతో పాటు కూలీపని చేస్తారు. ఆర్మీలో చేరాలనే లక్ష్యంతోనే ఎన్‌సీసీలో చేరారు. తన అన్న బాలాజీనాయక్ ప్రీ రిపబ్లిక్ పరేడ్ వరకు వెళ్లారు. రిపబ్లిక్ పరేడ్‌కు అవకాశం దక్కలేదు. ఎలాగైనా తాను సాధించాలనే తపన వీడలేదు. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీలో చేరినప్పుడే ఎన్‌సీసీ క్యాడెట్‌గా చేరి పలు శిక్షణల్లో, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యారు.

యువ

## విజయం.. నమ్రతరావు సొంతం



దిల్లీలో మార్చ్‌ఫాస్ట్‌లో నమ్రతారావు

అనంతపురం రామచంద్రనగర్‌లో నివాసం ఉంటున్న రవిచంద్రరావు, మంజులరావు దంపతుల కుమార్తె నమ్రతారావు. చదువు, దేశభక్తి, సేవాతత్వం అన్నింటా మిన్నగా నిలిచి విజయాలు సొంతం చేసుకుంటున్నారు. దిల్లీలో కమెండోల వెంట నడుస్తూ కఠినమైన పరేడ్ చేయడం అంత తేలికేం కాదు. దేశం కోసం నేను సైతం.. అని పట్టుదలతో కొద్ది రోజులుగా అక్కడే తర్ఫీదు పొందుతున్నారు. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతూ.. జాతీయ సేవాపథకం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియ మూడు దశల్లో సాగగా శారీరక దృఢత్వం, భారతీయ సాంస్కృతిక కళలు, నాయకత్వ లక్షణాలు, సేవాభావాలు పరిగణనలోకి తీసుకొని రాష్ట్రం నుంచి 10మందికి అవకాశం రాగా.. రాయలసీమ నుంచి ఈమెకు మాత్రమే అవకాశం దక్కింది.

**ఇవీ విజయాలు**

- 2021లో జరిగే రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొనే అవకాశం
- యువ పార్లమెంట్ సదస్సులో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొంది జాతీయ యువ పార్లమెంట్‌లో పాల్గొని బహుమతి సాధించారు.
- జాతీయ ఓటర్ల దినోత్సవంలో జిల్లా ప్రథమ బహుమతి.
- బాలసదన్‌లో చిన్నారులకు ఆంగ్లంలో ఉచిత శిక్షణ.

(c) eenadu




**జిల్లా ఎస్పీని కలిసిన NCC & NSS విద్యార్థులు**

అనంతపురం జిల్లా ఎస్పీ భూసారపు సత్య ఏసుబాబుని NCC & NSS విద్యార్థులు కలిశారు. సాయుధ దళాల పతాక దినోత్సవం పురస్కరించుకుని మాజీ సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం చేపట్టిన విరాళాల సేకరణలో భాగంగా కలిసిన వారికి ఎస్పీ విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి డాక్టర్ బి చంద్రశేఖర్, NCC అధికారులు రంగనాథం, పావని, నర్మద, NSS అదికారులు పాల్గన్నారు.

Posted

# ఎన్‌సిసి క్యాడెట్లకు ప్రత్యేక శిక్షణ

అనంతపురం న్యూటౌన్, జులై 5 ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాల స్వయం ప్రతిపత్తి ఎన్‌సిసి యూనిట్ నుంచి క్యాడెట్ పణీ ఈశ్వర్, క్యాడెట్ ఆకాష్ లను చతిస్ఘడ్‌లోని రాయ్‌పూర్‌లో జరిగే అడ్వాన్స్ లీడర్‌షిప్‌క్యాంపుకు కర్నూలు గ్రూపు నుంచి ఎంపిక చేశారు. వీరు ఇరువురు ఈ నెల 7వ తేది నుంచి జరగబోయే క్యాంపులో పాల్గొంటారు. ఈ క్యాంపులో క్యాడేట్లకు సాహసోపేతమైన స్కైయింగ్, పర్వతారోహణ, ఫైరింగ్ శిక్షణతోపాటుగా రేపటి సమాజానికి, దేశానికి అవసరమయ్యే నాయ కులకు ఉండవలసిన లక్షణాలను పెంపొందింప చేయడానికి ఈ కార్యంపు దోహదపడుతుంది. ఈ క్యాంపులో పాల్గొన్న క్యాడెట్లకు సర్వీస్ సెలక్షన్ బోర్డు నిర్వహిఙంచేటటువంటి ఆర్మీ ఆఫీసర్స్ ఉద్యోగాలకు బాగా ఉపయుక్తంగా ఉంటుంది. ఇటువంటి ప్రాముఖ్యత ఉన్న క్యాంపుకు ఎంపికైనటువంటి క్యాడెట్లను కళాశాల ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ రంగనాథ్, అదనపు ప్రిన్సి పాల్ డాక్టర్ మక్బుల్ హుస్సేన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శశాంక్‌మౌలి భినందిస్తూ వారిని రాయ్‌పూర్‌కి బయలుదేరించి పంపారు.

**అనంతపురం విద్య:** పొగాకును ఏరూపంలో వాడినా మానవ ఆరోగ్యానికి ప్రమాదమని ఎన్‌సీసీ లెఫ్టినెంట్ రంగనాథ్, ఆరవ ఆంధ్రా బెటాలియన్ సుబేదార్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ పిలుపు మేరకు మంగళవారం ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం చేశారు. వివిధ కళాశాలలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు హాజరయ్యారు. హవల్దార్ బాష, ఎస్ఎస్‌బీఎన్ సీటీవో మురళి తదితరులు పాల్గొన్నారు.

**ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై ఎన్‌సీసీ కార్యాచరణ.. అనంతపురం విద్య:** కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న పునీత్‌సాగర్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై కార్యక్రమం నిర్వహించారు. 28వ ఆంధ్రా ఎన్‌సీసీ బెటాలియన్ పిలుపు మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. లెఫ్టినెంట్ రంగనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ నిషేధం అమలు చేయాలన్నారు.

# ఆర్ట్స్ కళాశాల ఎంపీపీ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేకం దినం



ర్యాలీగా వెళ్ళుతున్న ఎన్‌సీసీ క్యాడెట్ల్

**అనంతపురం విద్య మే 31 (ప్రభ న్యూస్)** : ప్రభుత్వ కళాశాలస్వయం ప్రతిపత్తి ఎన్ సి సి బాలుర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపుమేరకు మంగళవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ కళాశాలల నుంచి వచ్చిన ఎన్ సి సి క్యాడెట్స్ పాల్గొని ర్యాలీని క్లాక్ టవర్ మీదుగా నిర్వహించారు. క్యాడేట్స్‌ను ఉద్దేశించి లెఫ్టి నెంట్ రంగనాథ్ మాట్లాడుతూ.. పొగాకును ఏ రూపంలో తీసుకున్నా నష్టాలే అధికమని పొగాకు శరీర అవయవాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని, ఊపిరితిత్తులకు ముప్పు వాటిల్లుతుందని, ప్రమాదకరమైన వ్యాధులుసోకి మెదడులో రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడడం, గొంతు కేన్సర్, గుండెపోటు వచ్చే అవకాశం కూడ ఉందని కాడెట్స్ కు అవగాహన కల్పించారు. అంతేకాకుండా పీల్చేవారికీ కూడా ప్రమాదమేనని తెలిపారు. కావున అందరూ తమ బాధ్యతగా తన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలలో పొగాకు బారిన పడిన ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారిని పొగాకు అనే రాక్షసి నుంచి కాపాడాల్సిన బాధ్యతను క్యాడేట్స్ స్వచ్ఛందంగా చేపట్టాలని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం నవ యుగంలో ఎంతో మంది యువతపొగాకు, ఇతరత్రా చెడు అలవాట్లకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును చేజేతులా పాడు చేసుకుంటున్నారని ఇటువంటి వారికి దిశా నిర్దేశం చేస్తూ యువతను పెడదారి పట్టకుండా కాపాడాల్సిన బాధ్యత ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ రంగనాథ్, ఆరవ ఆంధ్ర బెటాలియన్ గర్ల్స్ నుండి సుబేదార్ కిరణ్ కుమార్, హౌల్దర్ భాష, ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల సి టీ ఓ మురళి, వివిధ కళాశాలల ఎన్ సి సి క్యాడేట్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు నివాళి



నివాళులర్పిస్తున్న ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** పుల్వామా అమరవీరుల త్యాగం మరువలేనిదని దిశ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఏపీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ కళాశాలలోని డ్రామాహాల్లో బ్లాక్‌డే నిర్వహించారు. 2019లో పుల్వామా దాడిలో అమరవీరులైన 40 మంది వీరజవాన్లకు నివాళులర్పించారు. ప్రిన్సిపల్ నాగలింగారెడ్డి, ఏపీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేంద్ర, సైనిక సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు షేకన్న, కెప్టెన్ రావు, ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ రంగనాథ్, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

● నగరంలోని కోర్టురోడ్డులో ఉన్న ఎన్ఆర్ఐ కళాశాలలో సోమవారం బ్లాక్‌డే నిర్వహించారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామా ఘటనలో ప్రాణాలు కోల్పోయిన జవాన్లకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ విశ్వనాథ్‌రెడ్డి, ఎండీ నటరాజ్‌రెడ్డి, భీమేష్, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

**అరవిందనగర్ (అనంతపురం):** పుల్వామాలో అమరులైన వీరజవాన్లకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉందని యువమోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీలో సోమవారం యువమోర్చ నేతృత్వంలో అమరవీరులకు నివాళులర్పించారు. సంజీవరెడ్డి, అంజిబాబు, దిలీప్, శ్యామసుందర్, నవీన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన విద్యార్థులు

**అనంత నేరవార్తలు:** జిల్లా ఎస్పీ సత్యఏసు బాబును ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ఆయన కార్యాలయంలో కలిశారు. సోమవారం సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం చేపట్టిన విరాళాల సేకరణలో భాగంగా ఎస్పీని కలిశారు. ఎస్పీ విరాళాన్ని అందజేశారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, ఎన్‌సీసీ అధికారులు రంగనాథం, పావని, నర్మద, ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు శ్రీధర్, సలీం బాష, శ్రీరాములు విద్యార్థులు పాల్గొన్నారు.

# సైనిక సంక్షేమ నిధికి విరివిగా విరాళాలివ్వండి

- ప్రజలకు కలెక్టర్ గంధం చంద్రుడు విజ్ఞప్తి



**సైనిక సంక్షేమనిధికి విరాళం ఇస్తున్న కలెక్టర్ గంధం చంద్రుడు**

**అనంతపురం అర్బన్/అనంతపురం క్రైం:** దేశంకోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అహర్నిశలు పనిచేస్తున్న సైనికులకు ప్రతిపౌరుడూ అండగా నిలవాలని కలెక్టర్ గంధం చంద్రుడు పిలుపునిచ్చారు. సైనిక సంక్షేమానికి విరివిగా విరాళాలు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయుధ దళాల పతాకదినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో సైనిక సంక్షేమానికి కలెక్టర్ విరాళం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ రక్షణ కోసం పనిచేస్తున్న సైనికుల త్యాగఫలితంగా ప్రజలందరూ స్వేచ్ఛంగా జీవిస్తున్నారన్నారు. డీపీఓలో ఎస్పీ బీ సత్యయేసు బాబు జిల్లా సైనిక సంక్షేమానికి విరాళం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమాధికారి డాక్టర్ బి.చంద్రశేఖర్, ఎన్‌సీసీ అధికారులు జి.రంగనాథం, ఎస్.పావని, నర్మద, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీరాములు, శ్రీధర్, సలీం బాషా పాల్గొన్నారు.

# రిపబ్లిక్ పరేడ్‌లో ఇద్దరి ఎంపిక





సతీష్‌రెడ్డి భరత్‌కుమార్

**అనంతపురం విద్య:** రిపబ్లిక్ పరేడ్‌కు అనంత నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులకు ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ పరేడ్‌లో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించడానికి అవకాశం దక్కింది. ఇప్పటికే ఇదే కళాశాలకు చెందిన జాతీయ సేవాపథకం ఓ విద్యార్థిని ఎంపిక య్యారు. తాజాగా ఇదే కళాశాలకు చెందిన మరో ఇద్దరికి అవకాశం దక్కడం ఓ విశేషం. కళాశాలలో డిగ్రీ చదువుతున్న సతీష్‌రెడ్డి, భరత్‌కుమార్ ఎన్‌సీసీలో డ్రిల్, పరుగు పందెం, పలు క్యాంపులు, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటు ఎన్‌సీసీ అధికారులు నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో అద్భుత ప్రతిభ చాటారు. దీంతో జనవరి 26న ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొని దేశభక్తి చాటేందుకు అవకాశం దక్కింది.

# సైనిక సంక్షేమ నిధికి విరివిగా విరాళాలివ్వండి



**క్యాంపు కార్యాలయంలో హుండీలో డబ్బులేస్తున్న కలెక్టర్ గంధం చంద్రుడు**

**జిల్లా సచివాలయం:** భాతర త్రివిధ సాయుధదళ పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని సైనిక సంక్షేమ నిధికి విరివిగా విరాళాలు ఇవ్వాలని కలెక్టర్ గంధం చంద్రుడు పిలుపునిచ్చారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సంక్షేమ నిధికి విరాళం అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ రక్షణకు ప్రాణాలు త్యజించిన కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా సాయుధదళ పతాక దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తోచినంత సాయం చేయాలన్నారు. కలెక్టరేట్‌లోని జేసీలు నిశాంత్‌కుమార్, సిరి, గంగాధర్‌గౌడ్, డీఆర్వో గాయత్రీదేవి, పరిపాలనాధికారి విజయలక్ష్మి సాయం అందించారు. అనంతరం మాజీ సైనికులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లు అన్ని విభాగాల్లో కలియతిరిగారు.



Chief Minister Y.S. Jagan Mohan Reddy congratulated NCC cadets at the camp office on Friday, who won the Prime Minister's Championship during the Republic Day celebrations recently. — *BY ARRANGEMENT*

# CM gives ₹2L each to NCC winners

**DC CORRESPONDENT**
VIJAYAWADA, FEB. 5

Chief Minister Jagan Mohan Reddy has congratulated the NCC contingent that won the Prime Minister's Trophy at last month's Republic Day Parade and announced a cash reward of ₹2 lakh to each winner.

The contingent that won the PM Trophy called on the chief minister at his camp office here on Friday.

The contingent of the NCC Andhra Pradesh, Telangana Directorate that won the PM Championship Banner showed the winning trophies to the CM. Jagan profusely congratulated them.

The cadets who received cash incentive were Shreyasi Bhakta, A. Sri Sai Priya, Rongali Bhargavi, Chilakapati Jyotsna, A. Hari Prasad, B. Bharat Nayak, D.D. Naga Suresh, V. Ram Prashant, P. Satish Kumar Reddy.

Youth services and sports principal secretary Ramgopal, AP Telangana NCC directorate DDG Air Commander T.S.S. Krishnan, director Colonel S. Nag, group commander (Kakinada) Colonel K.V. Srinivas, station commander (Vijayawada) Colonel Nitin Sharma, commanding officer Group Captain Pankaj Gupta, army officers Colonel Nalin Mohan, Colonel K. Nair, Lieutenant Colonel Bobin, Lieutenant Colonel P.V.N. Reddy and NCC cadets were among those who met the CM.

# DGP appreciates humane gesture of woman cop

**DC CORRESPONDENT**
VIJAYAWADA, FEB. 5

BEST CRIME DETECTION:

AP DGP Gautam Sawang presented awards for the best crime detection to 66 police personnel for the second and third quarters of Year 2020 during a programme at the state police headquarters here on Friday. The DGP presented a certificate of appreciation to Kasibugga police station sub-inspector Kotturu Sirisha for performing the funeral to an orphan.

Gautam Sawang said. "It givens me immense pleasure in recognising the good work done for the humanity by these worthies. He asked the police force to work with both dedication and a human touch, "which will make the AP police more people's friendly." The DGP presented the ABCD awards to police officials and policemen of Disha women police station in Guntur Urban, Vuyyuru Town PS, Mudivedu PS in Chittoor, Kovur PS in Nellore district, Nagari PS Chittoor district and Kurichedu PS in Prakasam district.

Praising the efforts of police officials and the police teams in resolving mysterious cases, he said "resort to technology is need of the hour" and asked the police to update their technology according to the needs of the department.

# Senior Army officer calls on Jagan

STAFF REPORTER
GUNTUR

Major General R.K. Singh, General Officer Commanding of A.P. and Telangana Sub-Area, called on Chief Minister Y.S. Jagan Mohan Reddy at the latter's camp office in Tadepalli on Friday.

During the meeting, Major General Singh invited Mr. Jagan to attend the golden jubilee celebrations of India's victory over Pakistan in the Indo-Pakistani War of 1971, to be held in Tirupati on February 18.



Chief Minister Y.S. Jagan Mohan Reddy with the NCC cadets from the State who won the Prime Minister's Championship at the Republic Day Parade. ▪T. VIJAYA KUMAR

Later, NCC cadets from the A.P.-Telangana NCC directorate, who won the Prime Minister's Championship at the recently-concluded Republic Day parade in New Delhi, called on the Chief Minister.

ఆదివారం 07 ఫిబ్రవరి 2021

# ఎన్‌సిసి కాడెట్లను అభినందించిన ముఖ్యమంత్రి

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

గత నెల 26న ఢిల్లీలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆర్ట్స్ కళాశాల ఎన్‌సిసి కాడెట్లును శుక్రవారం విజయవాడలో ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అభినందిస్తూ ఒక్కొక్కరికి రూ.రెండు లక్షలు బహుమానం ఇచ్చి ప్రోత్సహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డ్రిల్ పోటీలకు మన రాష్ట్ర వ్యాప్తంగా 9 మంది పాల్గొనగా అందులో ఇందులో ఇద్దరు మన కళాశాల ఎన్‌సిసి విభాగం కావడం అనందదాయకమన్నారు. మన రాష్ట్ర కాంటింజెంట్‌కు కమాండర్‌గా మన కళాశాల కాడెట్లు నిర్వర్తించడం జరిగింది. గణతంత్ర వేడుకల్లో ప్రధాన మంత్రి బానర్‌ను కైవసం చేసుకోవడంలో అత్యంత ప్రతిభ చూపిన కాడెట్లు నతీష్ కుమార్‌రెడ్డి, భరత్‌నాయక్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డా.నాగలింగారెడ్డి, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ రంగనాథ్, ఇతర అధ్యాపకులు అభినందించారు.



ఎన్‌సిసి కాడెట్లను అభినందిస్తున్న సీఎం వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి

# గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొన్న ఎన్‌సీసీ క్యాడెట్లు

## అభినందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి - నగదు ప్రోత్సాహం అందజేసిన సీఎం



ఎన్‌సీసీ క్యాడెట్లను అభినందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి



**ఎస్కేయూ, ఫిబ్రవరి 6 ప్రభన్యూస్** : భారత గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఎంతో ప్రతిష్టాత్మకం. రాష్ట్రం నుండి మొత్తం 9మందికి ఆ అవకాశం లభించగా.. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుండి ఇద్దరు ఎన్‌సిసి క్యాడెట్లకు అందులో స్థానం లభించింది. మన రాష్ట్ర కంటింజెంట్‌కు కమాండర్‌గా ఆర్ట్స్ కళాశాల క్యాడెట్లు నిర్వర్తిం చడం విశేషం. ఈ కార్యక్రమాన్ని ముగించుకుని శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలవగా క్యాడెట్లను అభినందిస్తూ.. ఒక్కొక్కరికీ రెండు లక్షల చొప్పున నగదు ప్రోత్సాహకం అందించారు. భవిష్యత్తులో జరగబోయే జాతీయ కార్యక్రమాలలో విరివిగా పాల్గొని మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని సూచించారు. గణతంత్ర వేడుకలలో ప్రధానమంత్రి బానర్‌ను కైవసం చేసుకోవడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్యాడెట్లు సతీష్ కుమార్ రెడ్డి, భరత్ నాయక్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగలింగారెడ్డి, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ రంగనాథం, పిఆర్‌ఓ డాక్టర్ కె. శ్రీధర్ ఇతర అధ్యాపక బృందం వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆంధ్రప్రభ Sun, 07 February 2021
https://epaper.prabhanews.com/c/58260065

# పిఎం బానర్ గెలుపొందడం కళాశాలకే గర్వకారణం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ,ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఘుణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రధాన మంత్రి బానర్‌ను గెలుపొంది తిరిగి శుక్రవారం కళాశాలకు విచ్చేసిన ఎన్‌సిసి కాడెట్స్‌కు కళాశాల ప్రిన్సిపాల్ డా.నాగలింగారెడ్డి పుష్పగుచ్చం అంద జేసి ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా విజయో త్సవ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడు తూ... కళాశాల పేరు ప్రతిష్టలను దేశ నలుమూలల ఇనుమడింప చేసేలా కష్టపడిన కాడెట్స్ ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ దేశ సరిహద్దులలో పనిచేసే అవకాశం గొప్ప ఆఫీసర్ రాంకు పొంది దేశానికి సేవ చేయాలన్నారు. ఎన్‌సిసి ఆఫీసర్ మాట్లాడుతూ...కళాశాల కాడెట్స్ గత మూడేళ్ళుగా గణతంత్ర వేడుకలలో పాల్గొని ఈ ఎడాది పిఎం బానర్‌ను గెలుపొందడం రాబోయే కాడెట్స్‌కు మంచి మార్గనిర్దేశమన్నారు. ఈకా ర్యక్రమంలో ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు, పిఆర్వో డా.శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.




**కాడెట్స్‌ను స్వాగతం పలుకుతున్న ప్రిన్సిపాల్ నాగలింగారెడ్డి**

# ఎన్‌సీసీ క్యాడెట్లకు ఘన స్వాగతం

**ఎస్కేయూ, ఫిబ్రవరి 12 ప్రభన్యూస్** : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో ఢిల్లీలో పాల్గొని ప్రధాన మంత్రి బానర్‌ను గెలుపొంది కళాశాలకు విచ్చేసిన ఎన్‌సిసి క్యాడెట్లకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. నాగలింగారెడ్డి, లెఫ్టినెంట్ రంగనాథ్, వ్యాయామ అధ్యాపకులు జబీవుల్లా, క్యాడెట్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్యాడెట్లు విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. కళాశాల పేరు ప్రతిష్టలను దేశం నలుమూలల ఇనుమడింప చేసేలా కష్టపడిన క్యాడెట్ల ఇదే ఉత్సాహాన్ని కొనసాగిస్తూ.. దేశ సరిహద్దుల్లో పని చేసే అవకాశం గొప్ప ఆఫీసర్ ర్యాంకు పొంది దేశానికి సేవ చేయాలని తెలిపారు. ఎన్‌సిసి ఆఫీసర్ మాట్లాడుతూ.. కళాశాల క్యాడెట్స్ గత మూడు సంవత్సరాలుగా గణతంత్ర వేడుకలలో పాల్గొని, ఈ సంవత్సరం ప్రధాన మంత్రి బానర్‌ను గెలుపొందడం, రాబోయే ఎన్‌సిసి క్యాడెట్లకు మంచి మార్గనిర్దేశకమని తెలిపారు.



క్యాడెట్లకు అభినందనలు తెలుపుతున్న ప్రిన్సిపల్

ఆంధ్రప్రభ
Sat, 13 February 2021
https://epaper.prabhanews.com/c/58398854

# ఎన్‌సీసీలో చేరేందుకు పోటాపోటీ

**ఎస్కేయూ, ఫిబ్రవరి 27 ప్రభన్యూస్ :** ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎన్‌సిసి పురుష విభాగంలో చేరేందుకు కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులు దాదాపు 400 మంది పోటీలలో పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా డిగ్రీ ప్రథమ సంవత్సర విద్యార్థులకు దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించారు. కేవలం 60 సీట్లకు గాను వందల మంది పాల్గొనగా వీరిని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌సిసిలో ఉన్న పోటీని చూసి మరో యూనిట్‌ను కళాశాలకు మంజూరు చేయిస్తానని.. ఇందులో చేరేందుకు విద్యార్థులు సేవా భావంతో సంకల్ప సిద్ధితో పని చేసి భవిష్యత్తులో త్రివిధ దళాలలో ఆఫీసర్



దేహదారుఢ్య పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు

ర్యాంకులు పొంది దేశ సేవ చేయాలని అభిలాషించారు. కళాశాల కాడెట్స్ దేశంలో గొప్ప పేరు ప్రతిష్టలను సంపాదించారని, ఆ ఒరవడిని అలాగే కొనసాగించాలని కోరారు. 28వ బెటాలియన్ సుబేదార్ విజయ్ కుమార్, వేణుగోపాల్, కళాశాల ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ రంగనాథ్, అధ్యాపకులు డాక్టర్ మల్లికార్జున, కాడెట్లు పాల్గొన్నారు.

Sun, 28 February 2021
https://epaper.prabhanews.com/c/58738396

# దేశ సేవకు సై



దేహదారుఢ్య పరీక్షలో పాల్గొన్న విద్యార్థులు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** దేశ సేవలో పాల్గొనడానికి యువత అధికోత్సాహం చూపారు. ఎన్‌సీసీ పూర్తి చేస్తే త్రివిధ దళాల్లో అవకాశం పొందడానికి మార్గం సుగమం అవుతుంది. శనివారం అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌సీసీ క్యాడెట్లను ఎంపిక చేయడానికి దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 400మంది ప్రథమ సంవత్సరం విద్యార్థులు పోటీ పడ్డారు. ఇందులో కేవలం 63మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో 28వ బెటాలియన్ సుబేదార్ విజయ్‌కుమార్, వేణుగోపాల్, ప్రధానాచార్యులు నాగలింగారెడ్డి, కళాశాల ఎన్ఎసీసీ అధికారి లెఫ్టినెంట్ రంగనాథ్ పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు



ఎన్‌సీసీ క్యాడెట్లతో ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**అనంతపురం విద్య, డిసెంబరు 8:** ఢిల్లీలో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ రంగస్వామి తెలిపారు. శనివారం ఢిల్లీ పయనమైన క్యాడెట్లను ఆయన అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో బీఏ మూడో ఏడాది చదివే లోకేష్ నాయక్, బీఎస్సీ రెండో సంవత్సరం విద్యార్థి మహేష్ కిరణ్ రిపబ్లిక్ డే వేడుకలకు ఎంపికయ్యారన్నారు. ఇటీవల సికింద్రాబాద్ బీసెంట్ మైదానంలో నిర్వహించిన ప్రీ రిపబ్లిక్ శిబిరంలో రెండు రాష్ట్రాల్లోని ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారన్నారు. కఠిన పోటీల్లో పాల్గొని, కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారన్నారు. ఇటీవల దీనికి సంబంధించి శిక్షణ కూడా పొందారన్నారు. జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఆఫీసర్ రంగనాథ్, అధ్యాపకులు జనార్దన్‌రెడ్డి, మల్లికార్జున, పీఆర్వో శ్రీధర్ పాల్గొన్నారు.

# గణతంత్ర పరేడ్‌కు ఇద్దరు



ఎంపికైన విద్యార్థులతో అధికారులు

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** జనవరి 26న కొత్త దిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ పరేడ్‌కు ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిద్దరూ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు కావడం విశేషం. ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థి వి.లోకేష్‌నాయక్, ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎమ్.మహేష్‌నాయక్ ఎంపికయ్యారు. సికింద్రాబాద్‌లోని బిసెంట్ మైదానంలో జరిగిన ప్రీ రిపబ్లిక్ శిబిరంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఎన్‌సీసీ క్యాడెట్లు పోటీల్లో పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రధానాచార్యులు రంగస్వామి, ఎన్‌సీసీ లెఫ్టినెంట్ రంగనాథ్, కళాశాల పౌరసంబంధాల అధికారి శ్రీధర్ అభినందించారు.

# ఇంటర్ గ్రూప్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త .సికింద్రాబాద్‌లో జరిగిన ఇంటర్ గ్రూప్ పోటీలలో పాల్గొని 28వ బెటాలియన్‌కు మూడవ స్థానం తీసుకు వచ్చిన విద్యార్థులను శుక్రవారం నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. రంగస్వామి అభినందించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.



విద్యార్థులతో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.రంగస్వామి


.28వ బెటాలియన్‌లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు 11 మంది ఉన్నారన్నారు. ఏపి, తెలంగాణలోని వివిధ ఎన్‌సిసి క్యాడేట్స్ ఈ పోటీలలో పాల్గొన్నారన్నారు. రాబోయే రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనేందుకు కృషి చేసి, స్థానాన్ని పొందిన ఢిల్లీలో జరిగే ఆర్‌డిసి పేరిడ్‌లో మన కళాశాల యొక్క ప్రతిభను చాటే విధంగా శ్రమించాలన్నారు. అలాగే ఎన్‌సిసి కోఆర్డినేటర్, ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ డా.జి.రంగనాథ్, వ్యాయామ అధ్యాపకులు బజీవుల్లాను కూడా ప్రిన్సిపాల్ అభినందించారు.

# సైనికుల కుటుంబాలను ఆదుకుందాం



హుండీలో నగదు వేస్తున్న కలెక్టర్ వీరపాండియన్

**అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే:** దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న సైనికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కలెక్టర్ వీరపాండియన్ పిలుపునిచ్చారు. భారత త్రివిధ సాయుధ దళాల పతాక దినోత్సవాలు ఘనంగా జరిగాయి. మాజీ సైనికులు, వారి వితంతువులు, యుద్ధాల్లో అంగ వికలురైన సైనికుల కుటుంబాలను ఆదుకోవడానికి ఏటా డిసెంబరు 7న దేశవ్యాప్తంగా పతాక దినోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. భారత సైన్యం సరిహద్దుల్లో అందించే విశిష్ట సేవలు, తెగువ, దేశ రక్షణపై ప్రజలను చైతన్యం చేసి వారి ద్వారా విరాళాలు సేకరించడమే ఈ దినోత్సవం ప్రత్యేకత. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులతో పాటు కార్మికులు, కర్షకులు, వ్యాపార వేత్తలు, పారిశ్రామిక దిగ్గజాలు ఇలా అన్నివర్గాల వారితో విరాళాలు సేకరించి రాష్ట్ర సైనిక సంక్షేమశాఖ సంచాకుడి ఖాతాలో జమ చేస్తారు. శుక్రవారం ఆర్ట్స్ కళాశాలలో పతాక దినోత్సవ ప్రదర్శనను ప్రిన్సిపల్ రంగస్వామి, సైనిక సంక్షేమశాఖ అధికారి చంద్రశేఖర్‌లు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు ఎన్‌సీసీ క్యాడెట్లు, ఎన్‌సీసీ అధికారులు, అధ్యాపకులు సుభాష్‌రోడ్డు మీదుగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వరకు వెళ్లి హుండీల ద్వారా విరాళం సేకరించారు. తొలుత కలెక్టర్ వీరపాండియన్ విరాళం హుండీలో వేశారు. ఆ తర్వాత సంయుక్త కలెక్టర్ ఢిల్లీరావు, డీఎఫ్ఓ రమణలు కూడా విరాళం అందించారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న, ఉపాధ్యక్షులు అబ్దుల్‌ఖాదర్, బలరామారావు, మణికుమార్, ఆర్ట్స్ కళాశాల ఎన్‌సీసీ అధికారి రంగనాథ్, ఎస్ఎస్ఎస్ అధికారి శ్రీరాములు, సైనిక సంక్షేమ శాఖ సిబ్బంది గిరీష్, తదితరులు పాల్గొని విరాళాలు సేకరించారు. ప్రదర్శనలో మాజీ సైనికులు అనేక నినాదాలు చేశారు. యువత భారత సైన్యంలో చేరాలి....మాతృభూమి పరిరక్షణకు ప్రజలంతా భాగస్వాములు కావాలని నినాదాలు చేశారు. భారత సైన్యానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. జిల్లాలో మొత్తం 350 హుండీల ద్వారా విరాళాలు పోగు చేశారు. పతాక దినోత్సవం ద్వారా ఈసారి రూ.6 లక్షల వరకు విరాళాలు సేకరించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నామని అధికారి చంద్రశేఖర్ తెలిపారు. సేకరించిన ఈ విరాళాల మొత్తాలను ఈ నెల చివరి వారంలో లెక్కిస్తామని ఆయన తెలిపారు.



రాత పరీక్ష..



పర్యవేక్షిస్తున్న ప్రతినిధులు



పరుగు పందెం..

# ఉరకలేసిన ఉత్సాహం

కొండను సైతం పిండి చేసే సత్తా యువతదే.. ఇనుప కండరాలు, ఉక్కు సంకల్పం ఉన్న యువతతోనే దేశ ప్రగతి అన్న స్వామి వివేకానందుడి పిలుపును నేటితరం అందిపుచ్చుకుంది. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని క్రీడామైదానంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో ఎన్‌సీసీలో చేరితే తుది సంవత్సరానికి వెళ్లే లోపు ధ్రువపత్రం అందుతుంది. ఈక్రమంలో శుక్రవారం ఎన్‌సీసీలో ఎంపిక ప్రక్రియకు ఏకంగా 800 మంది యువత విచ్చేశారు. మేము సైతం ఎన్‌సీసీలో చేరుతాం అంటూ భారీగా దరఖాస్తు చేసుకున్నారు. వారికి పరుగు పోటీలు, ఛాతీ, కంటి చూపు, ఎత్తు, రాత పరీక్షలను నిర్వహించి 90 మందిని ఎంపిక చేశారు. 28వ ఆంధ్రా బెటాలియన్ అధికారి, నేపాల్‌కు చెందిన సులేదార్‌శక్తి గురుంగ్ ఆధ్వర్యంలో ఎంపికలు చేపట్టారు. ప్రధానాచార్యులు రంగస్వామి,అకడమిక్ కోఆర్డినేటర్ శవచంద్ర,ఎన్‌సీసీ అధికారి రంగనాథ్,ఎన్‌సీసీ పీటీ శ్రీధర్‌లు దగ్గరుండి పర్యవేక్షించారు.

– న్యూస్‌టుడే, అనంతపురం విద్య

# ఎన్‌సీసీ కేడెట్ అధికారికి లెఫ్టినెంట్ ర్యాంకు

**అనంతపురం విద్య, నవంబరు 19 :** ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ఎన్‌సీసీ కేడెట్ అధికారి రంగనాథంకు లెఫ్టినెంట్ ర్యాంకు వరించింది. కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఆయనను సోమవారం ప్రత్యేకంగా అభినందించారు. 28వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఆర్‌కే మిశ్రా లెఫ్టినెంట్ ర్యాంకును ప్రదానం చేసినట్లు రంగనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ ప్రోగ్రాం ఆఫీసర్లు, ఎన్‌సీఈ కేడెట్లు పాల్గొన్నారు.



రంగనాథంను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

# దేశానికి సేవచేసే భాగ్యం

**అనంతపురం విద్య, న్యూస్‌టుడే:** ఎన్‌సీసీతో దేశానికి సేవ చేసే భాగ్యం యువతకు దక్కుతుందని పలువురు పేర్కొన్నారు. మూడేళ్లుగా దిల్లీ గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న క్యాడెట్లకు అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానాచార్యులు నాగలింగారెడ్డి మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల యువత దిల్లీ వీధుల్లో అనంత కీర్తిని ఇనుమడింపచేశారన్నారు. ఎన్‌సీసీ వల్ల యువతలో సానుకూల దృక్పథం, సాధించే గుణం, దేశం పట్ల భక్తిభావం పెరుగుతుందని తెలిపారు. కళాశాల వాణిజ్య శాస్త్ర అధ్యాపకుడు మల్లికార్జున ఎన్‌సీసీ విభాగానికి రూ.10 వేల చెక్కును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ కమాండింగ్ ఆఫీసరు శర్మ, ఎన్‌సీసీ అధికారి రంగనాథ్ పాల్గొన్నారు.




ప్రధానాచార్యులకు చెక్కు అందజేస్తున్న అధ్యాపకులు

# రిపబ్లిక్ పరేడ్‌లో ఇద్దరి ఎంపిక



సతీష్‌రెడ్డి



భరత్‌కుమార్

**అనంతపురం విద్య:** రిపబ్లిక్ పరేడ్‌కు అనంత నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులకు దిల్లీలో జరిగే రిపబ్లిక్ పరేడ్‌లో మార్చ్‌ఫాస్ట్ నిర్వహించడానికి అవకాశం దక్కింది. ఇప్పటికే ఇదే కళాశాలకు చెందిన జాతీయ సేవాపథకం ఓ విద్యార్థిని ఎంపిక య్యారు. తాజాగా ఇదే కళాశాలకు చెందిన మరో ఇద్దరికి అవకాశం దక్కడం ఓ విశేషం. కళాశాలలో డిగ్రీ చదువుతున్న సతీష్‌రెడ్డి, భరత్‌కుమార్ ఎన్‌సీసీలో డ్రిల్, పరుగు పందెం, పలు క్యాంపులు, సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడంతో పాటు ఎన్‌సీసీ అధికారులు నిర్వహించిన ఎంపిక పరీక్షల్లో అద్భుత ప్రతిభ చాటారు. దీంతో జనవరి 26న దిల్లీలో జరిగే రిపబ్లిక్ పరేడ్‌లో పాల్గొని దేశభక్తి చాటేందుకు అవకాశం దక్కింది.



క్యాడెట్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఇతర అధికారులు

# క్రమశిక్షణకు ఎన్‌సీసీ మారుపేరు

## డ్వామా పీడీ జ్యోతిబసు - ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం

**నంతపురం విద్య, నవంబరు 25 :** క్రమశిక్షణకు ఎన్‌సీసీ
రుపేరని, ఎన్‌సీసీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డ్వామా
జ్యోతిబసు పేర్కొన్నారు. ఎన్‌సీసీ దినోత్సవాన్ని పురస్కరిం చు
ఆర్ట్స్ కాలేజ్‌లో ఎన్‌సీసీ లెఫ్టినెంట్ ఆఫీసర్ రంగనాథ్ ఆధ్వ
లో ఘనంగా నిర్వహించారు. లెఫ్టినెంట్ చంద్రశేఖర్‌రెడ్డి మా ట్లా
ాక్యాడెట్లకు త్రివిధదళాలు, ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగావకా
ఎంతో ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ రంగ
మి మాట్లాడారు. అనంతరం క్యాడెట్లను ప్రత్యేకంగా అభినందిం
.కార్యక్రమంలో అహ్మద్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 26 November 2018
andhrajyothy.epaper-origin.readw

# విరాళాల సేకరణకు అపూర్వ స్పందన



విరాళం అందజేస్తున్న కలెక్టర్ వీరపాండియన్



విరాళాల సేకరణకు ర్యాలీగా వెలుతున్న మాజీ సైనికులు, అధికారులు

**అనంతపురం సెంట్రల్:** భారత సాయుధ దళాలల పతాక దినోత్సవం సందర్భంగా వీర సైనికుల కుటుంబాల సంక్షేమం కోసం చేపట్టిన విరాళాల సేకరణకు అపూర్వ స్పందన లభించింది. శుక్రవారం సైనిక సంక్షేమశాఖ, మాజీ సైనికుల సంఘం అధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ వీరపాండియన్ తొలుత విరాళం అందించి కార్యక్రమం ప్రారంభించారు. ఆర్ట్స్ కళాశాల నుంచి మాజీ సైనికులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు బృందాలుగా ఏర్పడి విరాళాలు సేకరించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనిక కుటుంబాలను ఆదుకోవడానికి ప్రజలు విరివిగా విరాళాలు అందించాలని మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కెప్టెన్ షేకన్న, జిల్లా సైనిక సంక్షేమాధికారి చంద్రశేఖర్ కోరారు. బాధిత సైనిక కుటుంబాలను ఆదుకోవడం మన కర్తవ్యంగా భావించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, ఎన్‌సీసీ కో ఆర్డినేటర్ రంగనాథ్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం
Sat, 08 December 2018
https://epaper.sakshi.com/c/34689791





విరాళం అందజేస్తున్న జిల్లా ఎస్పీ జీవిజీ అశోక్‌కుమార్, ఇన్‌చార్జి కలెక్టర్ రమామణి

# సైనికుల త్యాగం అనిర్వచనీయం

**ఇన్‌చార్జి కలెక్టర్ రమామణి**

**కంటికి రెప్పలా కాపాడుతున్న వీరజవానులకు సలాం: జిల్లా ఎస్పీ**

**ఘనంగా త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాలు**

**విరాళాలు సేకరించిన విద్యార్థులు, మాజీ సైనికులు**

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** దేశ రక్షణలో సైనికుల త్యాగాలు అనిర్వచనీయమని ఇన్‌చార్జి కలెక్టర్ రమామణి పేర్కొన్నారు. త్రిసాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ఆర్ట్స్ కళాశాల వద్ద విరాళాల సేకరణ ర్యాలీని ప్రిన్సిపాల్ రంగస్వామి ప్రారంభించారు. అక్కడి నుంచి జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రమామణి, ఎస్పీ జీవిజీ అశోక్‌కుమార్ తమ సొంత డబ్బు రూ.500చొప్పున సైనిక సంక్షేమనిధికి విరాళంగా అందజేశారు. వారికి స్టిక్కర్, ఆర్మ్‌డ్ ఫోర్స్ ఫ్లాగ్‌ను అతికించారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజలు, వ్యాపారులు స్వచ్ఛందంగా విరాళాలందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి కలెక్టర్ రమామణి మాట్లాడుతూ దేశ రక్షణలో వీరజవానుల త్యాగం ఎన్నటికీ మరువలేనిదన్నారు. వారి సేవలకు గుర్తింపుగా ప్రతిఏటా డిసెంబర్ 7న త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జీఓ నెంబర్ 176 ప్రకారం రూ.100లు, రూ.50లు చొప్పున రాష్ట్ర ప్రభుత్వ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు డిసెంబర్ వేతనం నుంచి చెల్లిస్తున్నారన్నారు. జిల్లా ఎస్పీ జీవిజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ అహర్నిశలూ కంటికి రెప్పలా దేశాన్ని రక్షిస్తున్న వీరజవానులందరికీ సలాం అన్నారు. అమరులైన వీరజవాను కుటుంబాలకు భగవంతుడు ఆత్మస్థైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. జిల్లా సైనికసంక్షేమశాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ 300హుండీల ద్వారా విరాళాలు సేకరిస్తున్నామన్నారు. విరాళాలందజేసేవారికి సెక్షన్ 80జీ (5), (6) ప్రకారం వందశాతం ఆదాయపుపన్ను మినహాయింపు ఉంటుందన్నారు. మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న మాట్లాడుతూ ఎవరికివారు తమ వంతుగా ప్రోత్సాహం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక అధికారి బలరాం, మాజీ సైనికులు అబ్దుల్‌ఖాదర్, టీసీఎం కుమార్, రమేష్‌కుమార్ రెడ్డి, తిమ్మారెడ్డి, ఎన్‌సీసీ అధికారి రంగనాథ్, ఎన్ఎస్ఎస్ అధికారులు శ్రీధర్, శ్రీరామనాయక్, గిరీష్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 08 December 2017
epaper.andhrajyothy.com//c/24326719

# సైనికుల త్యాగం మరువలేం

## ఇన్‌చార్జ్ కలెక్టర్ రమామణి



విరాళం అందజేస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ రమామణి, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

అనంతపురం సెంట్రల్ :

దేశ రక్షణలో సైనికుల త్యాగం మరువలేనిదని ఇన్‌చార్జ్ కలెక్టర్ టి.కె.రమామణి పేర్కొన్నారు. గురువారం త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహించి, విరాళాలు సేకరించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జ్ కలెక్టర్ రమామణి, జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ సరిహద్దులో నిరంతరం దేశ రక్షణకు పాటుపడుతూ, దేశం కోసం వీరజవానుల త్యాగం ఎప్పటికీ మరువలేమన్నారు. వారి తాగ్యం అనితర సాధ్యమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గెజిటెడ్ అధికారుల వేతనం నుంచి రూ. 50 చొప్పున డిసెంబర్ వేతనంలో నుంచి సైనిక సంక్షేమ నిధికి ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం కంటికిరెప్పలా దేశాన్ని రక్షిస్తున్న జవానులందరికీ సలాం చేస్తున్నట్లు తెలిపారు. దేశ సౌభ్రాతృత్వం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను దేశ సరిహద్దులను కాపాడుతున్న సైనికుల త్యాగ నిరతిని ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ పతాక దినోత్సవం సందర్భంగా 300 హుండీల ద్వారా ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల నుంచి విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుంచి 200 మంది విద్యార్థులు, ఎన్సీసీ సిబ్బందితో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న, నాయకులు బలరాంరావు, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్ అధికారులు రంగనాథ్, శ్రీధర్, శ్రీరాంనాయక్, గిరీషు పాల్గొన్నారు.

ICET/

సాక్షి అనంతపురం
Fri, 08 December 2017
epaper.sakshi.com//c/24327208

# పతాక దినోత్సవాన్ని
# విజయవంతం చేయండి



సైనిక పతాక స్టిక్కర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**అనంతపురం సెంట్రల్:** సైనిక పతాక దినోత్సవం సందర్భంగా నగరంలో చేపట్టే ర్యాలీ, విరాళాల సేకరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళవారం సైనిక సంక్షేమశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైనిక పతాక స్టిక్కర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 7న సైనిక పతాక దినోత్సవం సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుంచి వాలంటీర్లు విరాళాలు సేకరిస్తారన్నారు.

సాక్షి
Wed, 06 December 2017
epaper.sakshi.com//c/24325198

# నదుల సంరక్షణతోనే మానవాళి మనుగడ


ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ సైనికులు

**అనంతపురం సెంట్రల్:** నదుల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యపడుతుందని మాజీ సైనికులు ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలను జాగృతం చేసేందుకు 'ర్యాలీ ఫర్ రివర్స్' పేరిట శనివారం నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్సుకళాశాల నుంచి టవర్ క్లాక్, సుభాష్‌రోడ్డు మీదుగా సప్తగిరి సర్కిల్ వరకూ ర్యాలీ సాగింది. అనంతరం కృష్ణకళామందిరంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మాజీ సైనికుల సంఘం గౌరవాధ్యక్షులు వి.కె.రంగారెడ్డి, అధ్యక్షులు కెప్టెన్ షేకన్న మాట్లాడతూ సమస్త జీవులకు నీరే ప్రాణాధారమన్నారు. పంచ భూతాల్లో ఒకటైన నీటికి ఆధారం నదులేనని వివరించారు. ప్రస్తుతం జిల్లాలో అలాంటి నదులు తమ ఉనికిని కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే తరాల్లో ప్రజల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ చేపట్టాలని, నీరు భూమిలో ఇంకే పనులు చేపట్టాలని కోరారు. వాగులు, వంకల్లో ఇష్టానుసారం తవ్వకాలు చేపట్టరాదని సూచించారురు. డ్వామా పీడీ నాగభూషణం మాట్లాడుతూ ప్రభుత్వం నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కరువు జిల్లా అనంతను వర్షాభావం నుంచి కాపాడేందుకు పంట సంజీవని కార్యక్రమం ద్వారా ఫారంపాండ్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. నదులను కాపాడుకోవడంతో పాటు, నీటి సంరక్షణ పనులు చేపట్టడం, మొక్కల పెంపకం చేపడితే సమృద్ధిగా వర్షాలు వస్తాయని వివరించారు.

కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, మాజీ సైనికుల సంఘం ప్రధానకార్యదర్శి రమేష్‌రెడ్డి, నాయకులు అబ్దుల్‌ఖాదర్, మణికుమార్, తిమ్మారెడ్డి, జయచంద్రారెడ్డి, శ్రీనివాసులు, రిడ్జ్ సంస్థ నిర్వాహకులు కిష్టప్ప సెరా సంస్థ నిర్వాహకులు కుళ్లాయిస్వామి జనజాగృతి సంస్థ నిర్వాహకులు బలరాం, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం Sun, 24 September 2017
epaper.sakshi.com//c/22393410

# సైనికుల త్యాగం మరువలేం

## ఇన్‌చార్జ్ కలెక్టర్ రమామణి

అనంతపురం సెంట్రల్ :

దేశ రక్షణలో సైనికుల త్యాగం మరువలేనిదని ఇన్‌చార్జ్ కలెక్టర్ టి.కె.రమామణి పేర్కొన్నారు. గురువారం త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా నగరంలో ర్యాలీ నిర్వహించి, విరాళాలు సేకరించారు. కార్యక్రమానికి ఇన్‌చార్జ్ కలెక్టర్ రమామణి, జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ సరిహద్దులో నిరంతరం దేశ రక్షణకు పాటుపడుతూ, దేశం కోసం వీరజవానుల త్యాగం ఎప్పటికీ మరువలేమన్నారు. వారి తాగ్యం అనితర సాధ్యమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గెజిటెడ్ అధికారుల వేతనం నుంచి రూ. 50



విరాళం అందజేస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ రమామణి, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్

చొప్పున డిసెంబర్ వేతనంలో నుంచి సైనిక సంక్షేమ నిధికి ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం కంటికిరెప్పలా దేశాన్ని రక్షిస్తున్న జవానులందరికీ సలాం చేస్తున్నట్లు తెలిపారు. దేశ సౌభ్రాతృత్వం, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను దేశ సరిహద్దులను కాపాడుతున్న సైనికుల త్యాగ నిరతిని ఎల్లప్పుడూ స్మరించుకోవాలన్నారు. జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ పతాక దినోత్సవం సందర్భంగా 300 హుండీల ద్వారా ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల నుంచి విరాళాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల నుంచి 200 మంది విద్యార్థులు, ఎన్‌సీసీ సిబ్బందితో నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న, నాయకులు బలరాంరావు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు రంగనాథ్, శ్రీధర్, శ్రీరాంనాయక్, గిరీష పాల్గొన్నారు.

సాక్షి అనంతపురం
Fri, 08 December 2017
epaper.sakshi.com//c/24326508

# త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** దేశ ప్రజల రక్షణలో అసువులు బాసిన అమరవీరులైన సైనికులను స్మరించుకోవడమే త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి బీ చంద్రశేఖర్ తెలిపారు. ఈనెల 7న నిర్వహించే త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా విరాళాల సేకరణకు సంబంధించ స్టిక్కర్‌లు, కారుప్లాగ్స్, హుండీలను మంగళవారం స్థానిక టవర్‌క్లాక్ సమీపంలోని సైనిక సంక్షేమశాఖ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ యుద్ధంలో మరణించిన సైనికుల సంక్షేమం కోసం ప్రతి ఏటా దేశంలో డిసెంబర్ 7న త్రిసాయుధ దళాల పతాక దినోత్సవం సందర్భంగా విరాళాలు సేకరిస్తామన్నారు. విరాళాలను బ్యాంకులో జమచేయదలచిన వారు జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్, అనంతపురం, స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, అకౌంట్ నంబర్ 62076956433, ఐఎఫ్ఎస్‌సీ కోడ్:ఎస్‌బీఐఎన్0021438లో వేయాలన్నారు. మరిన్ని వివరాలకు నంబర్‌లు 0855-241146, 9182086762లను సంప్రదించాలన్నారు. సమావే శంలో మా జీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షుడు కెప్టెన్ డీ షేకన్న, బలరాం, టీసీఎం కుమార్, సుంకిరెడ్డి, గిరీష్, రఫీక్‌అహ్మద్, ఎన్‌సీసీ అధికారి రంగనాథ్, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు శ్రీధర్, శ్రీరామ్‌నాయక్, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు.



స్టిక్కర్‌లు, హుండీలను ఆవిష్కరిస్తున్న అధికారులు